# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.21-08-2023 సోమవారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 19-08-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/77- ది.21-07-2023 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/78- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ Roc.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.08.05.2023 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ ప్రాజెక్ట్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.02.2021 నుండి 31-05-2023 వరకు రూ.5,00,000/-లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 54 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్ట్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు Dt.01.02.2021 నుండి 31-05-2023 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 54 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి. E3-112238/2023)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.69, తేది.21-07-2023 నందు వాయిదా వేయడమైనది)***

3/79- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రాణిగారితోట 18వ డివిజన్ నందు ఉన్న మాదంశెట్టి సీతయ్య వీధి మెయిన్ రోడ్డు మరియు క్రాస్ రోడ్డులో కొత్తగా డ్రైనేజీ లైన్ మరియు వాటర్ పైప్ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్న రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ఆ రోడ్డులో గుంతలు ఏర్పడి వర్షం పడినపుడు అటుగా వెళ్ళే పాదచారులపై వర్షపు నీరు చిమ్ముతుంది మరియు గుంతలు కారణముగా తరచుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున డివిజన్ కార్పొరేటర్ మరియు కాలనీ వాసుల కోరిక మేరకు వీలైనంత త్వరగా మాదంశెట్టి సీతయ్య వీధి మెయిన్ రోడ్డు

మరియు క్రాస్ రోడ్డులు పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్థిస్తున్నారు. ఇందు నిమిత్తం డివిజన్ కార్పొరేటర్ గారు ఇచ్చిన లెటర్ ఆధారంగా ఎగ్జిక్యూటివ్ అధికారివారు ప్రతిపాదనలను తయారు చేయమని అధికారులను ఆదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశములను అనుసరించి సిమెంట్ రోడ్డు వేయుటకు గాను అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Division | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | 18 | Laying of CC Roads for Madamshetty Sitaiah Main Road and Cross roads in Ranigarithota, Division No.18. | 43.70 |
| | | Total | 43.70 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా తయారుచేసిన అంచనా వ్యయము రూ.43.70 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతికి లోబడి గౌ|| మేయరు గారు ది.06.01.2023న ముందస్తుగా ఆమోదించిన చర్యను ర్యాటిపై చేయుట కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.
(Rc.EE-III- 124040/2022)

4/80- విజయవాడ నగర పాలక సంస్థ మధ్య నియోజకవర్గం లోని కొత్త RR పేట, 57వ డివిజన్ వద్ద జీరో బల్బ్ రైల్వే ట్రాక్ నుండి బుడమేరు రైల్వే బ్రిడ్జి వరకు రైల్వే ట్రాక్ వెంబడి RCC స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం కొరకు రూ.198.50 లక్షల అంచనా విలువతో “Construction of RCC Storm Water Drain along Railway Track from Zero Bulb Railway track to Budameru Railway Bridge at New RR peta, 57th Division” కౌన్సిల్ వారి తీర్మానము నెం: CR.Mc.No:11/2023-24 తేది:27.04.2023 పరిపాలన మంజూరు కాబడిన తదుపరి, సదరు పనికి 3 సార్లు టెండర్లు పిలిచినను, పై టెండర్ విలువకు అర్హత గల బిడ్డర్లు పాల్గొననందున, పని అవసరము దృష్ట్యా, 4 భాగాలుగా విభజించి స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో తిరిగి టెండర్ పిలుచుటకు తీర్మానము నెం: CR.Mc.No:74/2023-24 తేది:31.07.2023 నందు కౌన్సిల్ వారు ఆమోదించటమైనది.

అందు పై “Construction of RCC Storm Water Drain along Railway Track From Subbaraju Nagar First lane to Subbaraju Nagar Park at New RR peta, 57th Division” పనికి గాను SOR 2023-24 ననుసరించి తయారు చేయబడిన అంచనా ఖర్చు రూ.49.70 లక్షలు వి.యం.సి. సాదారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కోరుచు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచటమైనధి.
**(**Rc.E11-114609/2023**)**

5/81- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము నందు నిర్మాణములో నున్న నూతన కార్యాలయ భవనం 2వ అంతస్థులో నగరపాలక సంస్థ నందలి వివిధ విభాగముల కార్యాలయములను ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.99 కోట్ల అంచనాలతో నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం నెం.541/2022-23, తేది.31-01-2023 ద్వారా ఆమోదం పొంది పనులు చేపట్టడమైనది. ఈ అంచనాల క్రింద ఈ క్రింది పనులు చేపట్టుట జరుగుచున్నది.

- గ్లాస్ పానెల్స్ ఎలివేషన్ తో వెలుపలి గోడల నిర్మాణం.
- అధికారులు మరియు ఉద్యోగులకు ఛాంబర్లు
- ఇంటీరియర్ ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్స్
- ఫాల్స్ సీలింగ్
- శానిటేషన్ మరియు నీటి సరఫరా సదుపాయములు
- ఎలక్ట్రికల్ మరియు ఫైర్ ఫైటింగ్ సదుపాయములు.

పై తెలిపిన పనులు జరుగుచున్న నేపధ్యంలో, గౌరవ మేయర్ గారు మరియు కమీషనర్ గారు సదరు పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేయడమైనది. ఈ క్రమములో నూతన భవనం మొదటి అంతస్తు నందు కూడా గ్లాస్ పానెల్స్ ఎలివేషన్ తో వెలుపలి గోడల నిర్మాణం చేపట్టి సదరు ఫ్లోర్ ను నగరపాలక సంస్థ కార్యాలయ వినియోగమునకు కానీ లేదా బయటి సంస్థలకు లీజుకు ఇచ్చుటకు కానీ అవసరముగు పనులు చేపట్టుటకు అంచనాలను తయారు చేయవలసినదిగా ఆదేశములు జారీ చేయడమైనది.

పై ఆదేశముల ప్రకారము, నూతన భవనం మొదటి అంతస్తు నందు కూడా గ్లాస్ పానెల్స్ ఎలివేషన్ తో వెలుపలి గోడల నిర్మాణం చేపట్టుటకు రూ.49.95 లక్షలకు అంచనాలను తయారు చేయడమైనది. సదరు అంచనాల విలువ రూ.49.95 లక్షల రూపాయలను నగర పాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు అవసరమైన పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు తయారు చేసిన ప్రియాంబుల్ స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E9–114848/2023)

6/82- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందు నిర్మాణములో నున్న నూతన కార్యాలయ భవనం 2వ అంతస్తు లో నగరపాలక సంస్థ నందలి వివిధ విభాగముల కార్యాలయములను ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.99 కోట్ల అంచనాలతో నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం నెం.541/2022-23, తేది.31.01.2023 ద్వారా ఆమోదం పొంది పనులు చేపట్టడమైనది. ఈ అంచనాల క్రింద ఈ క్రింది పనులు చేపట్టుట జరుగుచున్నది.

- గ్లాస్ పానెల్స్ ఎలివేషన్ తో వెలుపలి గోడల నిర్మాణం.
- అధికారులు మరియు ఉద్యోగులకు ఛాంబర్లు
- ఇంటీరియర్ ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్స్
- ఫాల్స్ సీలింగ్
- శానిటేషన్ మరియు నీటి సరఫరా సదుపాయములు
- ఎలక్ట్రికల్ మరియు ఫైర్ ఫైటింగ్ సదుపాయములు.

పై తెలిపిన పనులు జరుగుచున్న నేపధ్యంలో, గౌరవ మేయర్ గారు మరియు కమీషనర్ గారు సదరు పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేయడమైనది. ఈ క్రమములో నూతన భవనం మూడవ అంతస్తు నందు కూడా గ్లాస్ పానెల్స్ ఎలివేషన్ తో వెలుపలి గోడల నిర్మాణం చేపట్టి సదరు ఫ్లోర్ ను నగరపాలక సంస్థ కార్యాలయ వినియోగమునకు కానీ లేదా బయటి సంస్థలకు లీజుకు ఇచ్చుటకు కానీ అవసరముగు పనులు చేపట్టుటకు అంచనాలను తయారు చేయవలసినదిగా ఆదేశములు జారీ చేయడమైనది.

పై ఆదేశముల ప్రకారము, నూతన భవనం మూడవ అంతస్తు నందు కూడా గ్లాస్ పానెల్స్ ఎలివేషన్ తో వెలుపలి గోడల నిర్మాణం చేపట్టుటకు రూ.49.95 లక్షలకు అంచనాలను తయారు చేయడమైనది. సదరు అంచనాల విలువ రూ.49.95 లక్షల రూపాయలను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు అవసరమైన పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు తయారు చేసిన ప్రియాంబుల్ స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E9 –114849/2023)

7/83- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన NTR సెల్లార్ మరియు NTR-AMC మధ్య గల ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంటాక్టును శ్రీ జి.శివరామ్ వారికి ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.07-10-2021 నుండి 06-10-2022 వరకు రూ.60,15,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుటకు గాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/2/50, తేది.06-09-2021ను చదవడమైనది. ది.06-10-2022తో సదరు లీజు కాలపరిమితి ముగిసినందున, తదుపరి ఒక సంవత్సర కాలమునకు ప్రస్తుత లీజు మొత్తముపై 11% పెంచి రూ.66,76,650/-లు చెల్లించు పద్ధతి పై ది.07-10-2022 నుండి 06-10-2023 వరకు లీజు రెన్యువల్ కు ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2021-2022/133, ది.24-09-2022ను చదవడమైనది. లీజుదారుడు శ్రీ జి.శివరామ్ లీజు మొత్తము రూ.66,76,650/-లు + 18% GST తో కలిపి క్రమ వాయిదాలలో ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు. మరియు GST నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax Rate (Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు ఇచ్చియున్నారు.

కావున, NTR సెల్లార్ మరియు NTR-AMC మధ్య గల ప్రదేశమునకు GST మినహాయించుచూ ప్రస్తుత లీజు కాలపరిమితి ది.06-10-2023తో ముగియుచున్నందున, ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తముపై 11.11% పెంచి రూ.74,18,426/-లు (రూ.66,76,650/- + రూ.7,41,776/-) చెల్లించు పద్ధతిపై మరియొక సంవత్సర కాలమునకు అనగా ది.07-10-2023 నుండి 06-10-2024 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N2-109915/2021 -- E.No.17461)

8/84- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-07-2023 నుండి ది.31-07-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘు ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘు సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.21-08-2023వ తేదీ సోమవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

9/85- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో వున్న 3వ డివిజన్ లో దేవబత్తుల భగవంతరావు వీధి (చిన రైస్ మిల్లు రోడ్డు) మరియు కనెగంటి బసవ పున్నయ్య వీధి పూర్తిగా పాడైపోవుట వలన వర్షాకాలములో నీరు నిల్వ వుండి ఆ రోడ్ల లో నివసించే ప్రజలకు అసౌకర్యముగా వున్నది.

ఇందు నిమిత్తం 3వ డివిజను కార్పొరేటరు గారు దేవబత్తుల భగవంతరావు వీధి (చిన రైస్ మిల్లు రోడ్డు) మరియు కనెగంటి బసవ పున్నయ్య వీధులకు సి.సి రోడ్లు వేయవలసిందిగా కమీషనరు గారిని మేయరు గారిని కోరియున్నారు.

కావున ప్రజల అవశ్యకత దృష్ట్యా మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన రోడ్లను పరిశీలించి సి.సి రోడ్లు వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| Sl. No. | Name of Work | Est. Amt. in Rupees |
|---|---|---|
| 1 | Providing CC Road to Devabathula Bhagavantharao street (china rice mill road) and Kaneganti Basava Punaiah Road in 3rd Division. | 49,90,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.49,90,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.

(Rc.EE3-114641/2023)

10/86- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం – 30వ డివిజన్ జి.వి.ఆర్ నగర్ దావు బుచ్చయ్య కాలనీ ఏరియా నందు సీవరేజ్ పైపు లైనులు, నీటి సరఫరా పైపు లైనులను త్రవ్వుట వలన రోడ్లు పాడై కాలనీ వాసుల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులకు గురి అగుచున్నందున గౌరవ సెంట్రల్ యం.యల్.ఏ గారు, 30వ డివిజన్ కార్పోరేటర్ గారు మరియు కమీషనర్ గారు డివిజన్ నందు పర్యటించి, అచ్చట గల ఇబ్బందుల దృష్ట్యా రోడ్లను అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా చేసిన ఆదేశముల మేరకు ఈ క్రింది పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.49.97 లక్షలకు అంచనా వేయడమైనది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT Surface with Hot Mix Process to GVR nagar Road No.3&4 and Davu Buchaiah colony 1,8,9 &10 in 30th division. | 49.97 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-112202/2023)

11/87- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు మరియు U.O. Note. Rc.E.O.A.No.22/2018, Dt.09.08.2023 ద్వారా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన తేది.01.07.2023 నుండి 16-08-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 18 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది తేది.01.07.2023 నుండి 16-08-2023 వరకు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 18 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E11-112359/2023)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 21-08-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.21-08-2023 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.21-08-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపుతీర్మానములు**

| | |
|---|---|
| 1/77 | ధృవీకరించడమైనది. |
| 2/78 | ర్యాటిఫై చేయడమైనది. |
| 3/79 | ర్యాటిఫై చేయడమైనది. |
| 4/80 | ఆమోదించడమైనది. |
| 5/81 | ఆమోదించడమైనది. |
| 6/82 | ఆమోదించడమైనది. |
| 7/83 | ఆమోదించడమైనది. |
| 8/84 | రికార్డు చేయడమైనది. |
| | **Additional Agenda :** |
| 9/85 | ఆమోదించడమైనది. |
| 10/86 | ఆమోదించడమైనది. |
| 11/87 | ర్యాటిఫై చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 8 / 84 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.07.2023 నుండి 31.07.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1.7.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.7.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 49,94,71,202 | 11,40,53,929 | 61,35,25,131 | 22,79,42,056 | 38,55,83,075 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,82,55,862 | | 4,82,55,862 | | 4,82,55,862 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 19,30,90,991 | 11,48,75,956 | 30,79,66,947 | 7,94,65,563 | 22,85,01,384 |
| 3 | అమృత్ పధకము | 0 | | 0 | | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | | 8,44,55,330 | | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 206,36,52,295 | 0 | 206,36,52,295 | 6,55,23,792 | 199,81,28,503 |
| 6 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 6,81,020 | 0 | 6,81,020 | 0 | 6,81,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 10,70,47,202 | 0 | 10,70,47,202 | 7,02,537 | 10,63,44,665 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.07.2023 నుండి 31.07.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 1.7.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.7.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 90,41,270 | 90,41,270 | 90,41,270 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 1,81,46,000 | 0 | 1,81,46,000 | 1,81,46,000 | 0 |

| 1.07.2023 నుండి 31.07.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | (3) |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 8,02,50,972 |
| 2 | ఇతర పన్నులు | 4,35,12,000 |
| 3 | వృత్తి పన్ను | 1,87,20,495 |
| 4 | ఇతరములు | 6,11,34,165 |
| 5 | సి డి యం ఎ వార్డ్ సెక్రటేరియట్ అద్దెలు మరియు కరెంట్ బిల్లుల గ్రాంట్ | 2,53,12,253 |
| | మొత్తం | 22,89,29,885 |
| | ఖర్చులు | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 13,48,86,773 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 27,36,751 |
| 3 | జీత భత్యములు | 1,07,76,635 |
| 4 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 31,56,455 |
| 5 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 3,46,500 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 1,79,14,167 |
| 7 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి చెల్లింపులు | 43,41,314 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 9,90,831 |
| 9 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 33,20,674 |
| 10 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 5,49,479 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 33,21,241 |
| 12 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,76,360 |
| 13 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 64,715 |
| 14 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,70,718 |
| 15 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 40,190 |
| 16 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 8,36,882 |
| 17 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 1,53,75,000 |
| 18 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,45,900 |
| 19 | లీగల్ సెల్ సెక్షన్ "సీ" బిల్లులు | 4,61,850 |
| 20 | స్పోర్ట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 30,000 |
| 21 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 2,45,760 |
| 22 | "సి" సెక్షన్ "సీ" బిల్లులు | 18,086 |
| 23 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 2,09,397 |
| 24 | టెలిఫోన్ బిల్లులు | 4,69,398 |
| 25 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,73,31,294 |
| 26 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 21,55,486 |
| 27 | గౌరవ వేతనము | 4,35,200 |
| 28 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 55,35,000 |
| | మొత్తం | 22,79,42,056 |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.84480010201020010001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో July 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ )** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 7,91,02,502 |
| 3 | ప్రకటనల ఛార్జీలు | 3,63,061 |
| | **మొత్తము** | **7,94,65,563** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

19/8/23

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

19/08/23 M3

SUP I/C 19/08/23